17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,22 ఫిబ్రవరి 2024

రెల్లి సోదరుల జీవితాలను నిర్లక్ష్యం చేస్తున్న జగన్ - ముత్తా శశిధర్

- 31వ డివిజన్‌లో జనసేన 'యుద్ధానికి మేము సిద్ధం' కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో బంగారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 31 డివిజన్ రాగంపేట రెల్లివీధి ప్రాంతంలో రెల్లిపోరుబాట ప్రకటిస్తూ యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ సమాజం కోసం తమ జీవితాలని పణంగా పెట్టి జీవనం సాగించే రెల్లిసోదరుల జీవితాలను ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నాడనీ, సిద్ధం సిద్ధం అని యుద్ధానికి కాలుదువ్వుతున్న ఈ ముఖ్యమంత్రి రెల్లిసోదరుల కోసం తన తండ్రి శంఖుస్థాపనచేసిన నిర్మాణాలను పూర్తిచేయడానికి ఎందుకు సిద్ధం కాదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రెల్లి సోదరసోదరీమణుల ఆరోగ్యాల పరిరక్షించేందుకు చర్యలు, వీరికి ఉద్యోగాలు మునిసిపాలిటీలో కల్పించేందుకు చర్యలు చేపట్టని ఈ వై.సి.పి. ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు తామంతా సిద్ధం అని చెపుతున్నారన్నారు. ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు మేము సిద్ధం అని అంటున్నారనీ, త్వరలో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో మెరుగైన పాలన పొందవచ్చని ఆశాభావాన్ని వెలిబుచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, సింగం పల్లి రాజు, బంగారు కళ్యాణ్, ఆకుల సత్య, బందన్ అజయ్, ప్రసాంత్, నిమ్మకాయల శ్యాం, మెగాఫామిలీ అసోసియేషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతకాయల చిన్ని, రవి, కోడి శ్రీను, నాని తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన అంతం

జనసేన ద్వారానే సాధ్యం

- ఎమ్మెల్యే ద్వారంపూడి అక్రమాల నుండి కాకినాడను కాపాడుకోవాలి
- జనసేన నేత మల్లాడి రాజేంద్రప్రసాద్

కాకినాడ, మేజర్న్యూస్ : రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన అధికార వైకాపా ప్రభుత్వం చేస్తుందని దాని అంతం ఒక్క జనసేన పార్టీతోనే సాధ్యమని జనసేన నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు. కాకినాడ సిటీతో పాటు రాష్ట్రంలో భూకబ్జాలు, డ్రగ్స్, మద్యం, ఇసుక వంటి అరాచక మాఫియా రాజ్యం నడుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాజేంద్రప్రసాద్ తన అనుచరులతో కలిసి భీమవరంనకు 100 కార్లతో ర్యాలీగా ఆయన స్వగృహం జగన్నాధపురం ప్రాంతం నుండి బయలుదేరి వెళ్లారు. అక్కడ జనసేనాని అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పవన్ జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీలో అందరికీ సముచిత స్థానం లభిస్తుందన్నారు. తాను పవన్ ఆశయాలు నచ్చి జనసేనలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. కాకినాడ నగరంలో భూకబ్జా, అక్రమాలు బాగా పెరిగిపోయాయని, దానిని అడ్డుకోవాలంటే ఒక జనసేన ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న అక్రమాలను జనసేన ద్వారా కాకినాడలో ప్రాంతాల్లో తెలియజేసి వారిని జాగృతం చేస్తామని మల్లాడి అన్నారు. మత్స్యకారులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ద్వారంపూడిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పవన్ సమక్షంలో చేరిక ..మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం తీసుకున్నారు. మల్లాడిని పవన్ జనసేన పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. భీమవరంలో బుధవారం సమీక్ష సమావేశాలు జరుగుతుండగా మల్లాడిని పవన్ వేదికపై ఆహ్వానించి పార్టీ కండువా వేశారు. మల్లాడికి కాకినాడ జనసేన పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మల్లాడి భీమవరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్ బయట విలేకరులతో మాట్లాడారు. జనసేనాని ఆశయాలు మెచ్చి పార్టీలోకి చేరానన్నారు.

కాకినాడ నగరంలో ఇక మీదట పార్టీ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లోకి పార్టీని, పవన్ ఆశయాలను తీసుకెళ్తానని మల్లాడి చెప్పారు. ఈ సందర్భంగా కాకినాడ నుంచి భీమవరం తనతోపాటు ర్యాలీగా వచ్చిన జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బడే కృష్ణ, బసవాని నాగబాబు, పినిశెట్టి సురేష్, దాసరి వీరబాబు, కుచ్చర్లపాటి అర్జునరాజు, దారపు శిరీష, బోడపాటి మరియ, చోడిపల్లి సత్యవతి, బండి సుజాత, మిరియాల హైమావతి, పెద్దిరెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరికి ఆదర్శం

విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్

- దాత ఆశయ సాధనకు కృషిచేద్దాం - ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి

కాకినాడ, మేజర్ న్యూస్ : అందరికి ఆదర్శం విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ అని, దాత ఆశయ సాధనకు కృషిచేద్దాం అని కాకినాడ సిటి శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జగన్నాధపురం ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్ వ్యవస్థాపకులు మహాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ 109 వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2,200 మంది ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు, ఆంధ్ర పాలిటెక్నిక్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. సంస్మరణ సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ మరియు వ్యవస్థాపక ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంస్థ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యా సంస్థలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరికి ఆదర్శం విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ అన్నారు. దాత ఆశయ సాధనకు కృషిచేద్దాం అని పిలుపునిచ్చారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాన్నానరు. దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 50 లక్షలతో సంస్థ ప్రాంగణంలో రహదారుల వేయించామని తెలిపారు. శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ లక్షలాది మందికి విద్యనందిస్తున్న గొప్ప సంస్థ అని కొనియాడారు. సంస్థ అబివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్ సహాయక కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఆర్.వి.చందన మాట్లాడుతూ నాయకర్ ఆశయాలను అందరును ఆచరించి, ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్.ఎస్.ఎన్. చారిటిస్ విద్యాసంస్థల్లో చదివి రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ క్రీడా విద్యాంశాలలో పాల్గొన్న విద్యార్థులను, వివిధ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను, పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అదరటి చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు మీసాల శ్రీదేవి దుర్గాప్రసాద్, ఎమ్.జి.కె. కిషోర్ కుమార్, సంగని నందం, బుర్ర రమణ, చవ్వాకుల రాంబాబు, ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జగన్నాధరావు, నన్నయ యూనివర్సిటీ పీజీ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, పూర్వపు ధర్మకర్తల మండలి సభ్యులు పొన్నమండ విజయ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమరేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజశేఖర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్.సుబ్రహ్మణ్యం, ప్రాథమిక పాఠశాల బి.గంగాధరరావు, బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, సాయికృష్ణ, వంశీ, చంద్రమౌళి, అవధాని, తులసి, జె.వెంకటేష్, వి.గోవిందు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన వంతెన రెయిలింగ్ పనులు

అల్లవరం, మేజర్ న్యూస్ : బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో బోడసకుర్రు రేవుకు వెళ్లే ప్రధాన మార్గంలో బెండ కాలువపై ఉన్నటువంటి వంతెనకు ఉన్న ఇనుప రైలింగ్ ప్రమాదవశాత్తు కూలిపోయినందున గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి వెంటనే స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి వారి ద్వారా రైలింగ్‌కి అవసరమైన ఇనుప సామాన్లు రప్పించి.. గ్రామపంచాయతీ నిధులు ద్వారా యుద్ధప్రతిపదికన చేయించినారు. దీనితోపాటుగా ధ్వంసమైన వాటర్ పైప్ లైన్ పునరుద్దించడం జరిగినది. సదరు పనులను గ్రామ సర్పంచ్ రొక్కల విజయలక్ష్మి, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామపం చాయతీ సిబ్బంది పర్యవేక్షించడం జరిగినది. పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, జూనియర్ అసిస్టెంట్ దంగేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు శానుభూతిపరుల అరెస్ట్

చింతూరు,మేజర్న్యూస్ : చింతూరు పోలీసులు బుధవారం ఉదయం ఇద్దరు మావోయిస్టు సానుభూతిపరులైన ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా కలిమెళ్ళ బ్లాక్, మోటు తాలూకా అనంతపల్లి గ్రామానికి చెందిన దక్కా దావీదు ను, చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన పట్నం పార, విజయ్ విశ్వాస్ లను అరెస్ట్ చేశారు. ఓఎస్‌డి మహేశ్వర్ రెడ్డి స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను తెలియజేశారు. ముందస్తు సమాచారం మేరకు చింతూరు పోలీస్ వాహనాలు తనిఖీ చేస్తుండగా 30వ జాతీయ రహదారిపై చట్టి పంచాయతీ వీరాపురం గ్రామ శివారు ప్రాంతంలో వాహనాలు తనిఖీలు హీరో మాస్ట్రో (స్కూటీ) సిజి 26 ఈ 8915పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి వాహనం వెనక్కి తిప్పి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటాడి వారిని పట్టుకున్నారని తెలిపారు. వాహనాన్ని పరిశీలించగా మావోయిస్టులకు సరఫరా చేసే పేలుడు పదార్థాలు అయిన డిటొనేటర్స్, ఫీజు వైర్, జిలెటిన్ స్టిక్స్ 190, మావోయిస్టులు రాసి ఇచ్చిన సరుకుల చీటీ, నగదు రూ.13 వేలు, ఓ స్కూటీని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరించి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ తూహీమ్ సిన్హా ఆదేశాల మేరకు ఓఎస్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 42 బెటాలియన్ ఇంచార్జ్, సీఐ.యం. గజేంద్ర కుమార్, ఎస్సై దుంపల శ్రీనివాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

తన యావదాస్థిని విద్యకు, దేవాలయాలకు అందించిన మహాదాత మల్లాడి సత్యలింగ నాయకర్ - కొండబాబు

కాకినాడ,మేజర్న్యూస్ : సామాన్య కుటుంబంలో జన్మించి తను కష్టపడి సంపాదించిన యావదాస్తును విద్యకు, దేవాలయాలకు అందించిన మహనీయులు మల్లాడి సత్యలింగ నాయకర్ అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మల్లాడి సత్యలింగ నాయకర్ 109 వ వర్ధింతి సందర్భంగా కొండబాబు ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ప్రాంగణం నందు చారిటీస్ చైర్మన్ కార్తీక్ నాయకర్, ఈవో లతో కలిసి నాయకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సామాన్య కుటంబంలో జన్మించి రంగూన్ వెళ్లి కష్టపడి సంపాదించిన తన యావదాస్థిని ప్రతీ పేదవాడికి విద్యను అందించాలనే ఆశయంతో విద్యకు, దేవాలయాలకు దానం చేసిన మహనీయులు మల్లాడి సత్యలింగ నాయకర్ అని తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో డిగ్రీ కాలేజ్, వేద పాఠశాల నూతన బిల్డింగ్ నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, దాత సమాకూర్చిన ఆస్తులు అనేకం ఇంకా అన్యాక్రాంతంలో ఉన్నాయని, తన స్వార్థ రాజకీయాల కోసం కులాలను, మతాలలను, జాతులను విమర్శించే ద్వారంపూడికి నాయకర్ విగ్రహాన్ని తాకే అర్హత లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘాని నాగేశ్వరరావు, పిర్ల ప్రసన్న రాంబాబు, అంగాడి దుర్గారావు, అరదాడి శివ, పసగడుగుల శేషగిరిరావు, గుత్తుల రమణ, బొడ్డు శివాజీ, సంఘాని నాగూర్, మూగు రాజు, ముగ్గుల్ల బాబురావు, తాడిచర్ల వెంకటేశ్వర్లరావు, బూడిప్రకాష్,సంఘానిగంగాధర్,బండినరేంద్ర, తెప్పల రామలింగశ్వరరావు, సయిద్ అలీ, తాడి శ్రీను,పాలేపు రాజు, జ్జేశ్వరరావు, మల్లిపూడి శేఖర్, రమణ, కర్రి నరసింహమూర్తి, రాజు, తిప్పని విజయ్, పినపోతు దుర్గారావు, మల్లాడి రాజు, ఇమంది చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ కార్డ్స్ పంపిణీకి కొత్త ఆప్షన్లు - ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీలో ఇబ్బందులు అధిగమించేలా కొత్తగా కుటుంబ యజమానితోపాటు ఇతర సభ్యుల ఈ-కెవైసీ (బయోమెట్రిక్) తీసుకునే అవకాశం, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్‌కు వన్ టైం పాస్వర్డ్ (ఓటిపి) ద్వారా కూడా కార్డ్స్ పంపిణీ కి అవకాశం కల్పించడం జరిగిందనీ అందువల్ల అన్ని కార్డ్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. బట్వాడా చేయగా మిగిలే పెన్షన్లు సొమ్ము ఎప్పటికప్పుడు బ్యాంక్‌లో జమ చేయాలన్నారు. వచ్చే వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణరావు, ఏపిఓ శ్రీను బాబు, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బ్లడ్ బ్యాంక్, ఫిజియోథెరఫీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు త్వరలో అందుబాటులోకి

- రోటరీ క్లబ్ 3020 డిస్ట్రిక్ట్ గవర్నర్ దత్తా సుబ్బారావు

కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ కాకినాడ సెంటర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ ఫిజియోథెరపీ సెంటర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ త్వరలో కాకినాడ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని రోటరీ క్లబ్ 3020 డిస్ట్రిక్ట్ గవర్నర్ దత్తా సుబ్బారావు తెలిపారు. కాకినాడ కల్పనా సెంటర్‌లో గల ఎస్.ఎం.ఎస్. రోటరీ హాల్లో రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ గవర్నర్ అధికార పర్యటన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన గరవ్నర్ దత్తా సుబ్బారావు, అసిస్టెంట్ గవర్నర్ తాడల వరప్రసాద్కు క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సార్జంట్ వెంకటేష్ స్వాగతం పలికారు. క్లబ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్ అద్యక్షత వహించగా క్లబ్ రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ దత్తా సుబ్బారావు ముఖ్యఅతిథిగాను రోటరీ అసిస్టెంట్ గవర్నర్ తాడాల వరప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. సర్వీస్ ప్రాజెక్ట్ లో బాగంగా 50 మంది వృద్ధులకు పెన్షన్స్ గవర్నర్ దత్తా సుబ్బారావు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈసందర్భంగా గరవ్నర్ దత్తా సుబ్బారావు మాట్లాడు తూ రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేసేందుకు స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. దాతల సహకారంతో నిర్మిం చిన బ్లడ్ బ్యాంక్, స్కిల్ డవలప్మెంట్ సెంటర్, ఫిజియోథెరపి సెంటర్ త్వరలో అందుబాటులోకి రానున్నాయని వాటి సేవలు ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. అసిస్టెంట్ గవర్నర్ తాడల వరప్రసాద్ సెంట్రల్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. క్లబ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్ మాట్లాడుతూ గవర్నర్ అధికార పర్యటన సందర్భంగా రోటరీ ఇంటర్ నేషనల్ కు 1500 డాలర్లు విరాళం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అతిథులను గవర్నర్ దత్తా సుబ్బారావు, తాడాల వరప్రసాద్, క్లబ్ సభ్య లు సత్కరించగా ఎపెక్స్ మూర్తిని గవర్నర్ దత్తా సుబ్బారావు సాలువాకప్పి జ్ఞాపికను బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఎలెక్ట్ డా. కళ్యాణ్ చక్రవర్తి, పాస్ట్ గవర్నర్ డా. ఎస్.వి.ఎస్.రావు బాబీ, క్లబ్ సెక్రటరీ మేడిశెట్టి వెంకటరమణ, క్లబ్ మెంబర్స్ బోడా ఆనంద్, వాకచర్ల సూర్యం, పాస్ట్ ప్రెసిడెంట్లు సాయిరామ్, సామా భాస్కర్, బ్లూస్టార్ రవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా గోగులమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల జాతర మహోత్సవం

- ఆలయాలను పునఃనిర్మాణం చేసి జాతర మహోత్సవాలు
- మహిళలకు సారె అందజేసిన చిక్కాల సోదరులు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ కరప మండలం సిరిపురం గ్రామంలో శ్రీ గోగులమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయాలను పునఃనిర్మాణం చేసి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జాతర జరిపిస్తూన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, జనసేన పార్టీ నాయకులు చిక్కాల దొరబాబు, చిక్కాల సుబ్బారావు అన్నదమ్ములు. గత ఆరు సంవత్సరాల నుంచి సుమారు పదివేల మంది కి పైగా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు వచ్చి వీరు ఎంతో భక్తితో తమ ఆడబడుచులుగా భావించి పసుపు, కుంకుమ, చీర ను అంతే ఆనందంగా అమ్మవార్లను దర్శించుకుని వారు ఇచ్చే సారెని మహిళలు స్వీకరించి దొరబాబు, వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ జాతర కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు దర్శించుకున్నారు, అలాగే ఈ జాతర మహోత్సవంలో ప్రముఖ రాజకీయ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మందపాటి

అంబాజీపేట,మేజర్న్యూస్: ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వంకోల్పోయిన రెండు కుటుంబాలను టిడిపి నాయకులు మందపాటి కిరణ్‌కుమార్, మందపాడి అనిత లు బుధవారం పరామర్శించారు. మండలంలోని పుల్లేటికుర్రు-వ్యాఘ్రేశ్వరం గొల్లగుంట గ్రామానికి చెందిన గుబ్బల వెంకటరమణ, గుబ్బల రామక్రిష్ణలకు చెందిన రెండువాటాల గల ఇల్లు మంగళవారం కరెంటు షార్ట్ సర్క్యూట్ వలన అగ్నికి ఆహుతి అయ్యి పూర్తిగా దగ్ధమైంది. ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ పుల్లేటికుర్రు గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లేటికుర్రు ఎమ్‌పిటిసి పబ్బినీడి రాంబాబు, దొమ్మేటి సురేష్ ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పి.గన్నవరం నియోజవర్గ నాయకులు మందపాటి కిరణ్ కుమార్, మందపాటి అనితా కిరణ్ దంపతుల ఆర్థిక సహాయంతో 26 కేజీల బియ్యం బస్తాలు (రెండు) నిత్యాస సరుకుల కిరణా కిట్లు (రెండు), దుప్పట్లు అందించడమైనది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు గోడ సత్యనారాయణ, గుత్తుల స్వామి, కోట్ల సూరిబాబు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలో సెక్రెటరీ కార్యక్రమానికి వెళ్లొద్దని కాంగ్రెస్ నాయకులకు నోటీసులు

చింతూరు, మేజర్‌న్యూస్ : విజయవాడలో గురువారం జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో సచివాలయం ముట్టడి కార్యక్రమానికి అనుమతి లేదని పోలీసులు పేర్కొంటూ స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ ఎస్.కె.అహ్మద్ అలీకి స్థానిక పోలీసులు నోటీసు జారీ చేశారు. నోటీసును ధిక్కరించి చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై దుంపల శ్రీనివాసరావు నోటీసు జారీ చేశారు.

గొల్లప్రోలులో వాలంటీర్లకు పురస్కారాలు

– ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ ఎంపీ వంగా గీత

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణం రాయవరం రోడ్డు గాంధీనగరం సెంటర్ శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్ల సేవలకు వందనం కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు సభ్యురాలు, పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందిని, 118 మంది వాలంటీర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే గొప్ప వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు కల్పిస్తున్నారని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. పేదలను, రైతులను అన్ని విధాలా ఆదుకొంటున్నారన్నారు. నవరత్నాల్లో భాగంగా వృత్తిపరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించిన వాలంటరీలకు సేవామిత్రా, సేవారత్న, సేవవజ్ర పురస్కార ప్రధాన ఉత్సవం జరుపుకుంటున్నామన్నారు.

బిజెపి నేతృత్వంలో ప్రారంభమైన "ప్రజా పోరు యాత్ర"

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల కాలంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతూ ప్రజలను చైతన్యపరచటం, రానున్న ఎన్నికల్లో బిజెపికి ఒక అవకాశం కల్పించాలని ప్రజలను కోరడం లక్ష్యాలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ప్రజాపోరు యాత్ర పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమం ఈ నెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు కాకినాడ నగరంలో కొనసాగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరు రామ్‌కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా కన్వీనర్‌గా బిళ్ళకుర్తి రామేశ్వర్‌రెడ్డి, నగర కన్వీనర్‌గా మొసలిగంటి సురేష్ వ్యవహరిస్తారని చిలుకూరి చెప్పారు. గట్టి సత్యనారాయణ కాకినాడ నగరంలో 50 వార్డుల్లోనూ రథం ద్వారా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తారని ఆయన చెప్పారు. బుధవారం ఉదయం 9 గంటలకు గట్టి సత్యనారాయణ గృహం నుంచి ప్రారంభమైన ఈ రథానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పైడా భవన్ ప్రసాద్, పైడా వెంకటనారాయణ లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిలుకూరు రామ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టి సత్యనారాయణ

మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, కాకినాడ నగరాన్ని తొలి విడతలోనే స్మార్ట్ సిటీగా ప్రకటించి వందల కోట్లు కేటాయించిందని, అయితే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వం కేటాయించిన సొమ్మును దుర్వినియోగం చేశారని, నగరానికి ప్రాధాన్యతల నిర్ణయించడంలో కూడా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు వైఫల్యం చెందారని గట్టి సత్యనారాయణ ఆరోపించారు. కాకినాడ నగరానికి ఒక డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయలేకపోయారని, అత్యంత ప్రాధాన్యమైన మంచినీటిని కూడా కనీసం అందించలేకపోతున్నారని, నగర ప్రజలకు తాగునీరు అందించేందుకు శాశ్వత ప్రాతిపదికన సరైన ప్రణాళిక కూడా రూపొందించలేకపోయారని ఆయన అధికార యంత్రాంగాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను తీవ్రంగా దుయ్యబట్టారు. స్మార్ట్ సిటీ పనుల్లో తీవ్రమైన అవినీతి చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు.

అయితే యాత్ర ప్రారంభమైన కొద్దిసేపటికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పాలూరి శ్రీనివాస్ గుండెపోటుతో హఠాత్ మరణం చెందారని వార్త తెలియడంతో యాత్రను బుధవారం వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల సూర్యనారాయణరాజు, చిట్నీడి శ్రీనివాస్, దువ్వూరి సుబ్రమణ్యం, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, కొక్కెర గడ్డ గంగరాజు, చెక్కా రమేష్, గుండోజు భానోజీరావు, నక్క రాణి, కొండేటి గంగాధర్, పుణ్యపు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పాలూరి శ్రీనివాస్‌కి బిజెపి నివాళి

కాకినాడ, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పాలూరి శ్రీనివాస్ గుండెపోటుతో హఠాత్ మరణం చెందటం పట్ల భారతీయ జనతా పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరిచింది. గట్టి సత్యనారాయణ స్వగృహంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో పాలూరి శ్రీనివాస్ చిత్రపటం ముందు పుష్పాలను ఉంచుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం వహించి ఆ భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా శ్రీనివాస్ సతీమణికి, వారి పిల్లలకు ఆ భగవంతుడు ఈ కష్ట సమయాన్ని ఎదుర్కొనే మనోధైర్యాన్ని ప్రసాదించాలని బిజెపి నాయకులు కోరారు. అనంతరం సంతాప సభలో చిలుకూరు రామ్‌కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే శ్రీనివాస్ మరణించడం అత్యంత బాధాకరమైనటువంటి అంశం అని, ఆయన తన జీవితంలో అత్యధిక భాగం పార్టీకు అంకితం చేశారని, ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని పేర్కొన్నారు. పైడా భవన ప్రసాద్ మాట్లాడుతూ పాలూరి శ్రీనివాస్ సౌమ్యుడు స్నేహశీలి అని, సాధారణ కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీకి చక్కని సేవలు అందించారని పాలూరి సేవలను కొనియాడారు. గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాయితీ పార్టీ పట్ల నిబద్ధతకు పాలూరి మరో పేరుగా నిలుస్తారని తాను రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళినప్పుడల్లా ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని, ఆయన లేరు అనే వార్తను తాను జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. దాట్ల సూర్యనారాయణ రాజు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, బిళ్ళకుర్తి రామేశ్వర్‌రెడ్డి, సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, ముసలికంటి సురేష్, గుండోజు బానోజీరావు, చెక్కా రమేష్, కొండేటి గంగాధర్, దొడ్డి వీరేంద్ర, నక్క రాణి, పుణ్యపు రంగనాథ్ తదితరులు పాలూరికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

చింతూరు ఓయస్‌డి ఎదుట లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు

చింతూరు, మేజర్ న్యూస్ : మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవన స్రవంతిలోకి కలిసిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యుడు పద్దం ఆడమయ్య, రిలేషియా సభ్యుడు కణితి లచ్చ అనే మావోయిస్టులు సోమవారం ఓఎస్డి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చింతూరులో లొంగిపోయారు. ఈ మేరకు ఓఎస్డి మహేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. లొంగిపోయిన మావోయిస్టుల గురించి వివరిస్తూ చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని గచ్చనాపల్లి గ్రామానికి చెందిన పద్దం ఆడమయ్య, ఎల్‌వోఎస్ పార్టీ సభ్యుడు అని, కిష్టారం కమిటీకి చెందినవాడని తెలిపారు.

అలాగే బెజ్జి గ్రామానికి చెందిన కనితి లచ్చ మిలిషియ సభ్యుడని, వీరిద్దరికి 2016 నుండి జరిగిన అనేక నేరాలతో సంబంధం ఉందని తెలిపారు. మావోయిస్టు పార్టీలో స్వేచ్ఛకు తావులేదని, విసిగి వేసారి తాము లొంగిపోయినట్లు తెలిపారన్నారు. ఈ సందర్భంగా ఓఎస్డి కేవీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను సదుపాయాలను లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే లొంగిపోవాలనుకున్న మావోయిస్టులు బంధుమిత్రుల ద్వారా గాని, స్వచ్ఛందంగా గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో లొంగిపోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గజేంద్ర కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ దుంపల శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

– కొండబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పలురు న్యాయవాదులు

కాకినాడ, మేజర్ న్యూస్ : అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన లీగల్ సెల్ సమావేశంలో పలువురు న్యాయవాదులు కొండబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కొండబాబు వీరికి తెదేపా కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగాపడ్డారని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా ప్రజాధనాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటున్నారని, ప్రజాధనాన్ని అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా దోచుకోవడం, బినామీ పేర్లతో దాచుకోవడం తప్ప వైసీపీ నాయకులకు అభివృద్ధి తెలియదని, వైసిపి పాలనలో యువకులకు ఉద్యోగ అవకాశాలు లేవు, మహిళలకు రక్షణ లేదు, దళితులపై దాడులు, ఇలా అన్ని వర్గాలను వైసీపీ ప్రభుత్వం దగా చేసిందని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళగా పాలన సాగించి నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేస్తే నేడు జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ప్రదేశ్‌గా మార్చారని, లా నేస్తం సంక్షేమ నిధులను కొంతమందికే అమలు అందించి రాష్ట్రంలో ఉన్న న్యాయవాదులను కూడా మోసం చేశారని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జవహర్ అలీ, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు దండుప్రోలు నాగబాబు, అశోక్ కుమార్, ప్రతాప్ కుమార్, బండి నరేంద్ర, న్యాయవాదులు నక్కా శ్రీనివాస్, వంకా అశోక్ కుమార్, అప్పికొండ గోవిందరాజు, గుత్తుల వెంకటరమణ, కొయ్యా దమ్యంతి, శేరు సతీష్, గిడుతూరి అమృతవల్లి, పిక్కి కమల, నేల సాల్మన్‌రాజు, మండవిల్లి సుబ్రహ్మణ్య శ్రీనివాస్, గౌస్ సందాని షేక్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులపై దాడిచేయడం దుర్మార్గం

– కేసు నమోదు చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

– భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు, ప్రభుత్వాలు వ్యవహరించాలి

చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో బుధవారం చింతూరు డివిజన్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మరియు ఎపిడబ్లూజే అధ్వర్యంలో ఎపి లో జర్నలిస్టులపై జరుగుతున్న వరస దాడులకు నిరసన తెలియజేసి చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో రంపచోడవరం ఒఎస్‌డి మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం డివిజన్ కేంద్రంలో ప్లకార్డులతో డివిజన్ మీడియా ప్రతినిధులు నిరసన ర్యాలీ ప్రదర్శన చేసి చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో ఎపిఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద శనివారం వైసీపీ నిర్వహించిన 'సిద్ధం' బహిరంగ సభలో మీడియా మిత్రులు ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్యని, కర్నూలు ఈనాడు కార్యాలయంలో తలుపులు ధ్వంసం చేసి, కార్యాలయంలో కంప్యూటర్లు అద్దాలు ధ్వంసం చేయడం వంటి హేయమైన చర్యలను చింతూరు డివిజన్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండన తెలియజేస్తామని, ప్రజా సమస్యలను నిత్యం వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేసే జర్నలిస్టులపై దాడులు సరికాదని, విధి నిర్వహణలో ఉన్నవారిపై దాడి చేయడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలని, పోలీసులు కేసు నమోదు చేసిన వారిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై దాడి చేయడం సమర్థనీయం కాదని, జర్నలిస్టులమైన మేము మా వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటు ఉంటాము కనుక జర్నలిజం మా వృత్తి కనుక దానిని రాజకీయ కోణంలో చూడకుండా మాపై దాడుల వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, దాడులు చేసేవారిపై కఠిన చట్టాలను చేసినప్పటికీ వాటిని పటిష్టంగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

'రంపచోడవరం' కేంద్రంగా కొత్త జిల్లా ప్రకటించాలి

– భారత్ ఆదివాసీ పార్టీ, అఖిల పక్షం డిమాండ్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర జిల్లా ప్రకటించాలని భారత్ ఆదివాసీ పార్టీ, అఖిల పక్షం నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. రంపచోడవరం కొత్త జిల్లా సాధించుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువతీయువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే ఏ.ఎన్.యం పోస్టులు భర్తీ చేయాలని, ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని, హాస్టల్స్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్ తక్షణమే ఏర్పాటు చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ, అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో తక్షణమే ఏ.ఎన్.ఎం పోస్టులను భర్తీ చేయాలని, ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హాస్టల్స్‌లో ప్రహరీ చుట్టూ సోలార్ ఎనర్జీ ఫెన్సింగ్ తక్షణమే ఏర్పాటు చేయాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్, అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్, అఖిల పక్షం నాయకులు కారం రామన్న దొర, మడకం బంగారు బాబు, యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని 11 మండలాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమై 9 నెలలు పూర్తి కావస్తున్నా నేటికీ ఏ.ఎన్.ఎం. పోస్టులు భర్తీ చేయలేదన్నారు. హాస్టల్స్ లో ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. మరొక వైపు ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో ప్రహరీ చుట్టూ సోలార్ ఎనర్జీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేదన్నారు. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ఆట స్థలాలు సక్రమంగా లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశ్రమ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దేవీపట్నం మండలం దేవారం గ్రామ పంచాయతీ పరిధిలోని ముసినికుంట (దామనపల్లి) గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలను సందర్శించి పాఠశాల కళాశాల హెచ్.యం, విద్యార్థులతో వారు మాట్లాడినట్లు తెలిపారు. ఇటీవల ఇదే పాఠశాలకు చెందిన పదో తరగతి చదువుతున్న విద్యార్థిని కొమరం హేమ మాధురి కాలు విరగటానికి ప్రధాన కారణం కోతులు దాడి చేయడంతో ఈ సంఘటన జరిగిందన్నారు. కాబట్టి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఆశ్రమ పాఠశాల, కళాశాల హాస్టల్స్ చుట్టూ సోలార్ ఎనర్జీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తు ను కాపాడాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెల్లం శేఖర్, అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు, రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర జిల్లా సాధన కమిటీ కార్యదర్శి మడకం బంగారు బాబు, ఆదివాసీ జేఏసీ దేవిపట్నం మండల నాయకులు యలగాడ నాగేశ్వరరావు, దేవీపట్నం బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర, పాఠశాల హెచ్.యం చంద్రకళ పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మల్లాడి సత్యలింగం నాయకర్‌కు ఘన నివాళి

కాకినాడ, మేజర్ న్యూస్ : మల్లాడి సత్యలింగ నాయకర్ గారి వర్ధంతిని పురస్కరించుకుని కాకినాడ సిటీ జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో దుగ్గన బాబీ ఆధ్వర్యంలో బుధవారం జగన్నాధపురంలోని వారి విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎనభై సంవత్సరాల క్రితమే ఎంతో దూరదృష్టితో మల్లాడి సత్యలింగ నాయకర్ తాను వ్యాపారంలో సంపాదించిన ధనాన్ని పెద్ద ఎత్తున వెచ్చించి విద్యాసంస్థలని స్థాపించారనీ, దీనిద్వారా లక్షలాది మంది విద్యార్థులు ప్రయోజకులయ్యారన్నారు. ఇంతటి గొప్ప ఆశయంతో ప్రజలకి సేవ చేసిన ఈ మహనీయుడిని స్మరించుకోడం కాకినాడ వాసుల బాధ్యత అన్నారు. దురదృష్టవశాత్తూ గత పది సంవత్సరాలుగా స్థానిక రాజకీయనాయకులు నాయకర్ గొప్ప ఆశయంతో నెలకొల్పబడిన ఈ విద్యాసంస్థలని నిర్వీర్యం చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయనాయకులు వీటిని ఆస్తులుగా తప్ప విద్యాలయాలుగా భావించకపోడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎం.ఎస్.ఎన్. నాయకర్ పి.జి. సెంటర్‌లో వై.సి.పి. వాళ్ళ పార్టీ కార్యాలయాన్ని పెట్టుకోడానికి ప్రయత్నించినపుడు జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఆందోళన చేసి కోర్టు ద్వారా ఎదుర్కున్న విషయం అందరికీ విదితమేనన్నారు. ఈ సంస్థ యొక్క భూముల మీద రాజకీయ నాయకులు వ్యాపారం చేస్తూ బతుకుతున్న విషయం గుర్తు చేసారు. జనసేన తెలుగుదేశం పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత ఎం.ఎస్.ఎన్. ఆస్థులని పరిరక్షించి సంస్థకు పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాబోయే జెండావందనాన్ని ఈ ప్రాంగణంలో జరిగేలా చేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని, అదే తమ మొదటి తీర్మానమన్నారు. తమ జనసేన పార్టీ ఎం.ఎస్.ఎన్. చార్టీస్ ను యూనివర్సిటీగా మార్చే విధంగా తీవ్ర కృషి చేస్తామని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, సిటి ఉపాధ్యక్షులు ఓలేటి రాము, సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడ్డు విజయ్ కుమార్, వెంకటేశ్వరరావు, కొండమూరి గంగాధర్, వరదా దొరబాబు, సతీష్, తేజ, ఆకుల శ్రీనివాస్, ఓలేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జగన్నాథపురం 22వ డివిజన కోరట్లవారి వీధిలో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించిన యాదవ కమ్యూనిటీ హాలును సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిశాల ప్రాంగణంలో గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్ లతో అధునాతన సౌకర్యాలు, విశాల ప్రాంగణంలో ఈ కమ్యూనిటీ హాలు నిర్మించామన్నారు. ఇప్పటికే గొల్లపేట, సూర్యనారాయణపురంలలో ఉన్న రెండు కమ్యూనిటీహాల్స్‌తోపాటు దీనిని అదనంగా నిర్మించినట్టు చెప్పారు. యాదవ కులస్తులకు అన్ని విధాల అండగా ఉంటామని ఎమ్మెల్యే ద్వారంపూడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్య కుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్లు ఎంజీకే కిషోర్, బొర్రా రమణ, మీసాల దుర్గాప్రసాద్, జిల్లా యాదవ సంఘ అధ్యక్షుడు మన్నే నాగేశ్వరరావు, యాదవ సంఘ నాయకులు నొడగల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష మాధుర్యాన్ని గుర్తించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : మాతృభాషలోని మాధుర్యాన్ని ప్రజలు గుర్తించాలని ప్రముఖ కవి కే. గౌరీ నాయుడు పేర్కొన్నారు. రమణ య్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి తన భావాలను వ్యక్తపరిచే ఒక సాధనం భాష అని అన్నారు. మనసులోని అభిప్రాయాలు, భావాలను బహిర్గతం చేసే అద్భుతమైన ధ్వనుల సముదాయమే భాష అని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో మాతృభాష అత్యంత అనుబంధం కలిగి ఉందని అన్నారు. మాతృభాషలో నేర్చుకుంటే పునాది గట్టిపడుతుందని అన్నారు. ఆంగ్ల మాధ్యమం ఒక ఆప్షన్‌గా ఉండాలిగాని తెలుగును పూర్తిగా నిర్లక్ష్యం చేయరాదని గౌరీ నాయుడు తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో గౌరీ నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, ఎస్.శ్రీ నగేష్, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండుగగా విమాన వెంటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీ విమాన వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. పండితులు కండవల్లి రాజేశ్వరవరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో వైశాఖన అగమన శాస్త్రం ప్రకారం విశ్వక్సేన పుణ్యవచనం, రత్నన్యసం, అక్షిన్మోచన, ప్రధానహోమంలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తజనులు గోవింద నామస్మరణ చేస్తుండగా పండితులు మహాపూర్ణాహుతి, జీవకళావాహన, గొదర్శనం, వేదాశిర్వచనం, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాదవితరణ పూజాది కార్యమాలలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు మరియు ఉప కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ వంగా గీత

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయము నందు 61వ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. తదుపరి ఆలయ కమిటీ చైర్మన్ మొగలిఅయ్యారా ఆధ్వర్యంలో ఆలయ పండితులు గీతా విశ్వనాథ్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఎంపీ వంగ గీత విశ్వనాథ్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి కోర్కె నెరవేరాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు మొగిలి మాణిక్యాలరావు, జ్యోతుల బీముడు, చెక్కపల్లి దివాణం, మొగిలి దివాణం, మొగిలి రాంబాబు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు, రిటైర్ చీఫ్ ఇంజనీర్ అనిశెట్టి వెంకట సుబ్బారావు, పలువురు స్థానిక నేతలు, ఆమె అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ పి.గన్నవరం నియోజకవర్గం మండల బూత్ కమిటీ కన్వీనర్ల నియామకం

- పి.గన్నవరం జనసేన పార్టీ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల బూత్ కమిటీ కన్వీనర్లను నిమించడం జరిగినదని పి.గన్నవరం జనసేన పార్టీ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ తెలిపారు. పి.గన్నవరం మండల బూత్ కమిటీ కన్వీనర్ గా, యల్లమిల్లి చిట్టిబాబు, అంబాజీపేట మండల బూత్ కమిటీ కన్వీనర్‌గా కొర్లపాటి వెంకటేశ్వర రావు, అయినవిల్లి మండల బూత్ కమిటీ కన్వీనర్ గా పుర్రంశెట్టి అరుణ్ కుమార్, మామిడికుదురు మండల బూత్ కమిటీ కన్వీనర్‌గా తున్నూరి శ్రీనివాస్ నియమితులైనారని, వీరికి 21-02-2024 వ తేదీ బుధవారం నుండి భాధ్యతలు అప్పగించామని తెలిపారు.

వైకాపా కూలిపోయే నావ

- చంద్రబాబుని ముఖ్యమంత్రి... ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే చేయడమే మా లక్ష్యం
- మీది కుల రాజకీయం... మాది కలుపుగోలు రాజకీయం
- శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ మా సత్తా ఏంటో చూపిస్తాం
- వైకాపా నాయకుల వ్యాఖ్యలకు టీడీపీ నాయకులు ధీటైన సమాధానాలు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కేవలంతమఅధినేత చంద్రబాబుని ముఖ్యమంత్రిని... ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే చేయడమేనని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా అన్నారు. ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైకాపా నాయకులు ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి కుటుంబం, అలాగే ఆనంద రీజెన్సీలో నిర్వహించిన శెట్టిబలిజ - గౌడ ఆత్మీయ సమావేశంపై చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. తమ నాయకులు ఆదిరెడ్డి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందన్నారు. ఇటీవలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణుల సమావేశాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల శెట్టిబలిజ-గౌడ ఆత్మీయ సమావేశం కూడా నిర్వహించుకున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు విజయం చేకూర్చి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిచంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి ని చేసుకోవడమేతామంతా ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. టీడీపీ విధానాలు నచ్చి వైకాపాకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని, వైఎస్సార్‌సీపీ మునిగిపోయే నావని అన్నారు. తాము కుల రాజకీయాలు చేయమని కులాన్ని... పార్టీని వేరుగా చూస్తామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు విలువ లేకుండా పోయిందని, రాజధాని లేని దుర్మార్గపు పాలన రాష్ట్రంలో సాగుతోందన్నారు. ఇక వైకాపా నాయకులు ఆదిరెడ్డి కుటుంబాన్ని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఆ కుటుంబానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. ఆ కుటుంబాన్ని ప్రజలు ఆశీర్వదించారు కాబట్టే 16 ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో ఉన్నారని, 2019 ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీలో ఎంపీ భరత్ రామ్‌కు 28 వేలు మైనస్ వచ్చిందన్నారు. అటువంటి కుటుంబంపై టీడీపీలో గౌడ శెట్టిబలిజ కార్పొరేషన్‌కు చైర్మన్ పదవి అనుభవించి పార్టీ మారిన వ్యక్తి కూడా విమర్శలు చేయడం హేయమన్నారు. ఇటీవల ఆనంద రీజెన్సీలో నిర్వహించిన శెట్టిబలిజ - గౌడ ఆత్మీయ సమావేశం విజయవంతం అయ్యిందుకే ఆక్రోశంతో ఉన్న వైకాపా నాయకులకు ఏం చేయాలో తెలియక ఆదిరెడ్డి కుటుంబంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. తమకు చోటా నాయకులు అంటున్న వైకాపా నాయకుల కళ్లు కుట్టేలా గత ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశం ద్వారా సత్తా చూపించామన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లల్లో బీసీలకు ఈసుమింత్కైనా న్యాయం జరగలేదన్నారు. బీసీలకు న్యాయం జరిగినా... జరిగేది కూడా కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే అని అన్నారు. చట్ట సభల్లో బీసీలకు అధిక రిజర్వేషన్లు కల్పించింది టీడీపీయేనని, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, జెడ్పీటీలు, ఎంపీటీలుగా ఇలా అనేక పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. గౌడలు అధికంగా ఉన్న ఏలూరులో 6 వేలు మాత్రమే ఉన్న వెలమ దొరలకు సీటు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. గతంలో జరిగిన రాజమండ్రి నగర పాలక సంస్థ ఎన్నికల్లో నలుగు బీసీలకు మాత్రమే సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు. టీడీపీ గీత కార్మికులకు ఎన్నో చేసిందని, అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకూ 92 మంది చెట్టు మీద నుంచి పడిపోయారని, వారికి చెల్లించాల్సిన నష్ట పరిహారం చెల్లించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తమ పార్టీలో ఏ కులాని అన్యాయం జరగదని, అందరినీ సమానంగా చూస్తామన్నారు. బీసీలకు రావాల్సిన 75 వేల కోట్ల రూపాయలను పక్కదారి పట్టించిన ఘతన జగన్ ప్రభుత్వానిదని దుయ్యబట్టారు. గౌడ బిడ్డను పెట్రోల్ పోసి తగలబెడితే ఇప్పటి వరకూ ఎవరిపై చర్యలు తీసుకోలేదు సరి కదా ఆ కుటుంబాన్ని పరామర్శించినష్ట పరిహారం కూడా ఇవ్వలేకపోయారని దుయ్యబట్టారు. తమ నాయకులు ఆదిరెడ్డి కుటుంబానికి రాజకీయం కొత్త కాదని, గత ఎన్నికల్లో 32 వేల మెజార్టీతో గెలిపించుకున్నామని, వచ్చే ఎన్నికల్లో అంతకు రెట్టింపు మెజార్టీతో ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను గెలిపించుకునే బాధ్యతను తమ భుజస్కందాలపై వేసుకున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘన విజయం సాధించడం ఖాయమని, ఆ సందర్భంగా నిర్వహించే విజయయోత్సవ సంబరాలకు వైకాపా నాయకులనుఆహ్వానిస్తామని తప్పకుండా హాజరుకావాలన్నారు. మీడియా సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ, నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ, తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి పితాని పైడిరాజు, టీడీపీ నాయకులు పితాని కుటుంబరావు, ఆనెం చిన్ని, కొల్లి నాని, దొంగ నాగమణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష.. జాతి ఉనికికి నిదర్శనం

- డాక్టర్ బిఈవిల్ నాయుడు

కాకినాడ, మేజర్ న్యూస్ :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు తెలుగు సాహిత్య వైభవాన్ని గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మాతృభాష జాతి ఉనికికి నిదర్శనమని అన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషలోనే మన మనసులోని భావాలను అర్థవంతంగా చెప్పగలమని అన్నారు. శిశువుకు తల్లిపాలు ఎంత అవసరమో విద్యార్థికి మాతృభాషలో బోధన కూడా అంతే అవసరమని ప్రముఖులు చెప్పిన మాటలను గుర్తు చేశారు. తెలుగు శాఖధిపతి టీ తేజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మ భాషను మరవకూడదని పిలుపునిచ్చారు. మాతృభాషా తియ్యదనాన్ని పుస్తక పఠనం ద్వారా ఆనందించాలని అన్నారు. తెలుగు భాషకు పద్యం ప్రాణం లాంటిదని తెలిపారు. విద్యార్థులు వేమన, సుమతి వంటి శతక పద్యాలను నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ భాషలను, భాషా కుటుంబాలను పరిచయం చేసి, ద్రావిడ భాషల్లో తెలుగు స్థానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎల్ దివాకర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ హితం కోసం పోరాడే పాత్రికేయులపై దాడులు అన్యాయం

- రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : సమాజ హితం కోసం నిరంతరం పోరాడే పాత్రికేయులపై దాడులు అన్యాయమని మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో బుధవారం రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతపురం జిల్లారాప్తాడులో జరిగిన వైసిపి సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీ కృష్ణపై జరిగిన దాడి దారుణమని,దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలనిరాజవొమ్మంగి లో జర్నలిస్టులు డిమాండ్ చేశారు,ఈమేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు అందజేశారు, తాహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి జర్నలిస్టులపై దాడుల ఘటనను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా అల్లూరి రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు జి బాలరాజు,రామరాజు,గౌరవ అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ,సభకు సంబంధించిన దృశ్యాలను చిత్రీకరిస్తున్న ఫోటోగ్రాఫర్ పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరచడం అన్యాయమని,దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారు ఎలాంటి వారైనా ప్రజా కోర్టులో నిలబడాల్సిందేనని హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడి, పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.,మంగళవారం కర్నూలు లో ఈనాడు కార్యాలయం పై దాడులు చేసిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు,.ఈ కార్యక్రమంలో అల్లూరి రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ సభ్యులు కె శివప్రసాద్, టి వీర్రాజు,ఏ సూరిబాబు,కె కృష్ణ,పి సత్తిబాబు,ఎస్ రాజు,బి శ్రీను,టి సాయి వినీత్,లక్ష్మణ్, బ్రహ్మాజీ, తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అనపర్తి ప్రెస్ క్లబ్

అనపర్తి,మేజర్‌న్యూస్ : మీడియా కార్యాలయాల పైన, మీడియా ప్రతినిధులు అయిన జర్నలిస్టులపైన రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఏపీయూడబ్ల్యూజే నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డి అన్నారు.కర్నూలులో ఈనాడు కార్యాలయం పైన, దాడులు చేసి ధ్వంసం చేయడం, రాప్తాడు ఆంధ్రజ్యోతి ప్రతినిధి శ్రీకృష్ణపై దాడులకు పాల్పడడం వంటి చర్యలు చాలా దురదృష్టకరమని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని, ఈ సంఘటనలకు నిరసనగా బుధవారం అనపర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద పత్రిక కార్యాలయం పై ధ్వంసం చేసిన వారిని అలాగే జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలని నినాదాలు చేశారు. తహశీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహశీల్దార్ శశిధరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించుకున్న తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎన్నడు ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలన్నారు. అనపర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, కార్యదర్శి కె. నాగేశ్వర్ రెడ్డి,పాత్రికేయులు రెడ్డి గోపాలకృష్ణ. చింతా వీర రాఘవరెడ్డి,అగ్రహారపు రమేష్, పోతంశెట్టి శ్రీనివాస రెడ్డి, సత్తి ఆది రెడ్డి, మల్లిడి సత్తిరెడ్డి, డి. ఒనుములు, జ్యోతి కృష్ణారెడ్డి, నాగ శ్రీనివాసరెడ్డి, షేక్ వలీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ కవలల దినోత్సవం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : వాస్తవానికి ఒకే తల్లి గర్భం నుంచి ఒకేసారి ఒక్కరికన్నా.. ఎక్కువ మంది జన్మిస్తే.. వారిని కవలలుగా పేర్కొంటారు. ప్రపంచంలో మొదటి సారి కవలలు దినోత్సవాన్ని పోలెండ్‌లో 1976లో నిర్వహించారు. పోలెండ్‌లో జన్మించిన మోజస్, ఆరన్‌విల్‌కాక్స అనే కవల సోదరులు మరణించిన రోజును ప్రపంచ కవలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సోదరులు తాము నివసిస్తున్న ఇంటిని ట్విన్స్ బర్గ్ అని పేరు పెట్టుకుని ఎంతో ఆప్యాయంగా ఉండేవారు. వివాహం తర్వాత కూడా తమ అనుబంధం వీడకూడదన్న ఉద్దేశంతో అక్కాచెల్లెలను వివాహం చేసుకుని రెండు కుటుంబాలు ఎంతో అనురాగంతో ఉండేవి. అయితే ఇద్దరూ ఒకే వ్యాధితో బాధపడుతూ.. ఒకే రోజు (ఫిబ్రవరి 22) న మరణించారు. బింబ ప్రతిబింబాల మాదిరిగా వీరి ఆత్మీయ కలయిను గౌరవిస్తూ.. పోలెండ్ ప్రభుత్వం ఈ రోజున ప్రపంచ కవల దినోత్సవంగా ప్రకటించింది. దీనికి పలు ప్రపంచదేశాలు కూడా అంగీకారం తెలిపాయి.ప్రపంచవ్యాప్తంగా 125 మిలియన్ల కవలలు ఉన్నట్లు 2006లో ఓ అంతర్జాతీయ సర్వే సంస్థ పేర్కొంది. ఇందులో 0.2శాతం మంచి గుర్తించడానికి వీలు లేకుండా ఒకే పోలికతో ఉన్నారు. అలాగే పుట్టే ప్రతి 1000 మంది కవలల్లో కేవలం 32 మంది మాత్రమే జీవిస్తున్నారని ఈ సర్వేలో వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా కవలలు ఎక్కువగా ఉన్న దేశం యోరుబా. ఈ దేశంలో పుట్టే ప్రతి 1000 మందిలో 42 మంది కవలలే. భారతదేశంలో అలహాబాద్ సమీపంలోని మహమ్మద్‌ఉమ్రి గ్రామం కవలల గ్రామంగా పేరుగాంచింది. కారణం ఈ గ్రామంలో 600 మంది జనాభా ఉండగా 33 జతల కవలలు ఉండటం గమనార్హం. కాగా మనదేశంలో తొలిసారిగా కవలల పండుగ 2004లో హైద్రాబాద్‌లో నిర్వహించారు. ఈ పండుగలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవలలు తన సంతోషాలను పంచుకున్నారు.

చిన్నప్పటి నుంచి అభిరుచులు, అలవాట్లు ఒక్కటే : హర్షిణి, వర్షిణి

అంబాజీపేట మండలం మాచవరం గ్రామం కొర్లపాటివారిపాలెంకి చెందిన యర్రంశెట్టి నాగన్న, భవాని దంపతులకు 10 ఏళ్ల కిందట హర్షిణి, వర్షిణి అనే కవలలు జన్మించారు. చిన్నప్పటి నుంచి వారి అభిరుచులు, అలవాట్లు ఒక్కటే. చదువు, ఆటలు, తిండి, డ్రస్సులు తదితర అభిరుచులు ఒకేలా ఉన్నాయి.

ధరఖాస్తులపై త్వరితగతిన అనుమతులు జారీ చేయాలి

కాకినాడ,మేజర్‌న్యూస్ : సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి అందిన ధరఖాస్తులపై త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మద్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై ఆమె సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 172 ధరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 148 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసారని, 19 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. మరో 5 ధరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని తెలిపారు. పరిశీలనలో ఉన్న ధరఖాస్తులన్నిటిపై నిర్ధిష్ట గడువు లోపున తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ పరిరక్షణ, ఫాక్టరీస్, అగ్నిమాపక శాఖల అధికారులను ఆదేశించారు. తదుపరి చిన్న, మద్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పావల వడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, స్టాంపు డ్యూటీ తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 39 యూనిట్లకు మొత్తం ఒక కోటీ 10 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలియజేసింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జియం టి.మురళీ, ఎల్‌డిఎం సిహెచ్ఎస్వీ ప్రసాద్, డిపిఓ కె.భారతి సౌజన్య, డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డి.రాధాకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎన్.సందీప్, రవాణా శాఖా అధికారి పి.వి.సాయిప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాలలో సమగ్రంగా సదుపాయాల కల్పన

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అన్ని సదుపాయాలను సమగ్రంగా కల్పించామని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితాల ప్రచురణ అనంతరం సమోదు, తొలగింపులు, సవరణల కొరకు అందిన ధరఖాస్తుల పరిష్కారం, ఈవియంలు, వివిపాట్ ల వినియోగంపై ఓటరు అవగాహనా కార్యక్రమాల నిర్వహణ, నియోజక వర్గాలవారీగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, మోడల్ కోడ్ టీమ్లు, వ్యయపరిశీలన టీముల ఏర్పాటు, వృద్దులు, దివ్యాంగులకు కల్పించిన హోమ్ ఓటింగ్ సదుపాయం, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1,637 పోలింగ్ కేంద్రాలన్నిటిలో ఫర్నిచర్, లైటింగ్, ర్యాంపులు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను కల్పించడం పూర్తయిందని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు పూర్తయిందని తెలిపారు. తని నియోజకవర్గానికి గవర్నమెంట్ కాలేజి, తుని, ప్రత్తిపాడు నియోజకవర్గానికి మినర్వా డిగ్రీ కాలేజి, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజక వర్గానికి గవర్నమెంట్ పాలిటెక్నిక్, పిఠాపురం, కాకినాడ రూరల్ నియోజకవర్గానికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ, యంఎస్ఎన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్, తిమ్మాపురం, పెద్దాపురం నియోజకవర్గానికి శ్రీ ఎస్.ఆర్.వి.బి.ఎస్.జె.బి. మహారాణి కాలేజి పెద్దాపురం, కాకినాడ సిటీ నియోజకవర్గానికి మెక్లారిన్ హైస్కూల్, కాకినాడ, జగ్గంపేట నియోజకవర్గానికి గవర్నమెంట్ మోడల్ డిగ్రీ కాలేజి, జగ్గంపేట లలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలని కాకినాడ జెఎన్టియులోని వివిధ విభాగాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణకు ఎంసిసి, ప్లయింగ్ స్క్వాడ్, స్టాసిటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వైలెన్స్, అకౌంటింగ్ టీములు, ఎఈఓల నియామకం పూర్తయిందని, ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే ఈ టీములు పనిచేయడం ప్రారంభిస్తాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 386 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించామని, వీటిలో పోలింగ్ ప్రక్రియ సజావువగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడం జరుగుతుందని వివరించారు. 80 ఏళ్లు పైబడిన ఓటర్లు, 40 శాతం పైబడిన శారీరక వైకల్యం కలిగిన ఓటర్ల కొరకు ఎన్నికల కమీషన్ కల్పించిన హోమ్ ఓటింగ్ వెసులుబాటును ఫారమ్-డి ధరఖాస్తు ద్వారా వినియోగించుకునే విధానంపై కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పేనాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సిపి), గదుల సాయిబాబా (టిడిపి), సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), వి.చంద్రరావు (సిపిఐ-యం), ఎస్.అప్పారావు (బిఎస్పి), కె.కృష్ణ మోహన్ (ఆప్), ఎన్నికల విభాగం అధికారులు యం.జగన్నాధం, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా... పిఠాపురం పాదగయ జంక్షన్

- చర్యలు చేపట్టాలని కోరిన బీఎస్పీ నాయకులు కండవల్లి లోవరాజు

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పాదగయా క్షేత్రం వద్ద గల నాలుగు రోడ్ల కూడలి బైపాస్ జంక్షన్ ప్రమాదాలకు నిలయంగా మారిందని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని బీఎస్పీ నాయకులు కండవల్లి లోవరాజు కోరారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దక్షిణ కాశీగా విరాజుల్లుతున్న పాదగయ క్షేత్రానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తారని, అదేవిధంగా కాకినాడ కత్తిపూడి ప్రధాన రహదారి కావడం, సామర్లకోట నుండి పిఠాపురం వచ్చు వాహనాలతోనూ నాలుగు రోడ్ల కూడలి నిత్యం రద్దీగా ఉంటుందని, ఇక్కడ ప్రమాదాలను సూచించే ఎటువంటి హెచ్చరిక బోర్డులు గాని వాహనదారులు నిత్యం ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఇక్కడ లైటింగ్ కూడా సరిగ్గా లేదని, సంబంధిత అధికారులు మరియు ఆలయ అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన విధంగా చర్యలు చేపట్టి ప్రమాదాల నివారించాలని కోరారు. ప్రమాదాలను సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, లైటింగ్ సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

అత్యంత వైభవంగా వేణుగోపాలుని కళ్యాణం

సామర్లకోట,మేజర్‌న్యూస్ :భీష్మ ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో వేంచేసి యున్న శ్రీ రుక్మిణీ సత్య భామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం. మంగళవారం రాత్రి వందలాది. భక్తుల హాజరు నడుమ. రంగ రంగ వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మలకల సూరిబాబు ఆధ్వర్యంలో పానింగపల్లి శ్రీనివాసాచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. కళ్యాణ పీటలపై కంటిపూడి గోపాలం, భానుమతి దంపతులు ఆశీనులయ్యి పూజలు నిర్వహించారు.ఈ సందర్భగా రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూర

ఆదిత్య ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా .డి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ 195 దేశాల నుంచి 7137 భాషలు మాట్లాడతారని, మాతృభాష ప్రాముఖ్యతను చాటి చెప్పారు. మాతృభాషను రేపటి తరానికి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతపై గ్రంథాలయ శాఖ కొన్ని పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో విజేతలు నిర్వాహకుల నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారు. తెలుగు, తమిళం, భోజ్‌పురి, బెంగాలీ, ఛత్తీస్‌గఢి, షోనా (జింబాబ్వే భాష), షీనా (కాశ్మీరీ భాష) అనే ఆరు భాషల చరిత్రలను విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు అందించారు.

సోమవారం సంతమార్కెట్‌లో ఇబ్బందులు

- అడ్డందిడ్డంగా వాహనాలు - ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటీ..?

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : సోమవారం సంతలో అడ్డం? దిడ్డంగా! వాహానాలు తిరుగుతున్నాయి. చిన్న, చిన్న, వ్యాపారస్తులకు, వినియోగదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. సర్వ సాధారణంగా..! ప్రతీనిత్యం తిరిగే వారికి అనేక రకాలుగా ఇబ్బందులు తప్పడంలేదు. కనీసం రోడ్డుకు అతి దగ్గరగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు.ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పంచాయతీ పన్ను వసూలుచేసేవారు! దృష్టిసారించి రోడ్డుకు ఇరువైపులా కొంత దూరాన్ని పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని,వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.ఆటోలు,ఇష్టం వచ్చినట్లు పెడుతున్నారు.తీరా నష్టం జరిగాక జాగ్రత్తలు "కాదు"ముందస్తుగా ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పిఠాపురం వేదికగా మెగా ఈవెంట్

- జీ తెలుగు సకుటుంబ సపరివార సమేతంగా అంటూ ప్రేక్షకులను అలరించనున్న ప్రేమ ఎంత మధురం మరియు నిండు నూరేళ్ల సావాసం నటీనటులు

పిఠాపురం, మేజర్‌న్యూస్ : ప్రేక్షకులకు తాము ఎంతగానో ఆదరించే సీరియల్ స్టార్స్ ని ప్రత్యక్షంగా చూసే అద్భుత అవకాశం కల్పిస్తోంది జీ తెలుగు. నాలుగేళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్న ప్రేమ ఎంత మధురం, ఆరంభం నుంచీ ఆసక్తికర మలుపులతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నిండు నూరేళ్ల సావాసం సీరియల్స్ నటీనటులు ఈ నెల 24న(శనివారం) మన పిఠాపురంలో జీ తెలుగు సకుటుంబ సపరివార సమేతంగా.. కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతున్నారు. ఇక ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా, పలువురు జీ తెలుగు నటీనటులు, బాలనటులు సందడి చేయనున్నారు. పిఠాపురంలోని గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ వేదికగా సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుంచి జీ తెలుగు సకుటుంబ సపరివార సమేతంగా పేరున ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరగనుంది. ఇక ఈ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం ప్రేక్షకులకు జీ తెలుగు మరొక సరైజ్ను అందించనుంది. ఇందులో భాగంగా జీ తెలుగు గ్రౌండ్ ఈవెంట్ సెల్ఫీ కాంటెంప్ట్‌లో పాల్గొని నేరుగా మీ అభిమాన తారల చేతుల మీదుగా బహుమతులు అందుకోవడమే కాదు, వారికి ఆతిథ్యం ఇచ్చే అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా మీ టీవీలో 'జీ తెలుగు' ఛానల్ చూస్తూ సెల్ఫీతీసి 9966034441 నెం.కి వాట్సాప్ చేయడంతోపాటు ఆ నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వడమే. ఇలా చేస్తే అద్భుతమైన బహుమతులతో సహా 'జీ తెలుగు' తారలు నేరుగా మీఇంటికే వచ్చే అవకాశాన్ని పొందవచ్చు. జీ తెలుగు తారలు శనివారం, సెల్ఫీ కాంటెస్ట్ విజేతల ఇళ్లను సందర్శించి అక్కడ అభిమానులతో ముచ్చటించి సాయంత్రం ఐదు గంటలకు వేదిక వరకు ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకుల అద్భుత ప్రదర్శన, ఆటపాటలు, ఉర్రూతలాడించే ప్రదర్శనలతో అభిమానులకు మంచి వినోదాన్ని పంచనుంది. సందడిగా సాగనున్న ఈ కార్యక్రమంలో ప్రేమ ఎంత మధురం సీరియల్ నుంచి ఆర్య(శ్రీరామ్ వెంకట్)- అను(వర్ష), మాన్సీ(మహేశ్వరి), పిల్లలు మరియు నిండు నూరిరేళ్ల సావాసం సీరియల్ నుంచి అమరేంద్ర వర్మ(రిచర్డ్ జోస్) అరుంధతి(పల్లవి గౌడ), భాగమతి(నిసర్గ), మనోహరి(నవ్య రావు)తో పాటు పిల్లలు, మరికొందరు జీ తెలుగు తారలు పాల్గొని సందడి చేయనున్నారు. నాలుగేళ్లుగా అనేక ఒడిదొడుకులు ఎదుర్కొంటూ తమ ప్రేమ బంధాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆర్య-అను తమ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమం ద్వారా ప్రేక్షకులను పలకరించనున్నారు. ఇక, మొదటి ఎపిసోడ్ నుంచీ అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న సరికొత్త ప్రేమ కథ నిండు నూరేళ్ల సావాసం సీరియల్ నుంచి అమర్ అరుంధతి, భాగమతి తమ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చేస్తున్నారు. మరి మీరూ ఈ మెగా ఈవెంట్ జీ తెలుగు సకుటుంబ సపరివార సకుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొని మీ అభిమాన తారలను నేరుగా పలకరించే అవకాశం పొందండి.

మార్చి 14 నుంచి పొలాకు వేలం ప్రక్రియ

- గుంటూరు పొగాకు బోర్డుకు వెళ్లిన రైతాంగం

గోపాలపురం, మేజర్ న్యూస్ : గోపాలపురం పొగాకు వేలం కేంద్రం పరిధిలో మార్చి 14వ తేదీ నుంచి పొగాకు వేలం ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు వేలం నిర్వహణ అధికారి అమల్ జిశ్యామ్, గోపాలపురం వేలం కేంద్ర రైతు సంఘం అధ్యక్షులు పిన్నమనేని మధుమోహన్ తెలిపారు. ఈ మేరకు గుంటూరు పొగాకు బోర్డు కేంద్రకార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఛైర్మన్, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ఈ తేదీని ఖరాలు చేసినట్లు తెలిపారు. వేలం ప్రక్రియ, వేలంలో తలెత్తుతున్న సమస్యలను రైతు సంఘం నేతలు ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. గోపాలపురం వేలం కేంద్రం పరిధిలో ఉన్న రాజంపాలెం, దొండపూడి, సాగిపాడు, గోపాలపురం, వెదుళ్లకుంటు, వాదాల కుంట, చిట్యాల, చెరుకుమిల్లి, వెంకటాయపాలెం, వేళ్లచింతల గూడెం, జగన్నాథపురం, కోమటికుంట, కరిచర్లగూడెం గ్రామాలకు చెందిన రైతాంతం అంతా వేలం తేదీ నాటికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అంతేకాక దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డి గూడెం-1, జంగారెడ్డిగూడెం-2 వేలం కేంద్రాల్లో కూడా మార్చి 14వ తేదీనే వేలం ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మీడియాపై జరుగుతున్న దాడులు దారుణం

అంబాజీపేట, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియాపై దాడులు దారుణమని, దాడులు చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉండే మీడియాపై దాడులను ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తామని. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియా సిబ్బందిపై వైసీపీ అల్లరి మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీసీసీ జనరల్ సెక్రటరీ లు మహమ్మద్ ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ లు అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో వైసీపీ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసి గాయపరచిన నిందుతులు అందరిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే కర్నూల్ జిల్లాలో ఈనాడు కార్యాలయంపై దాడి చేసి ధ్వంసం చేసిన అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ ఒంటెద్దు బాబీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కరువైందని, మీడియాపైన ప్రతిపక్షాలపైన, సామాన్య ప్రజలపైన విపరీతమైన దాడులు పెరిగాయని, త్వోరలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు చమరంగీతం పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అదుర్తి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవకు ప్రతి రూపం వాలంటీర్లు - ఒమ్మి రఘురామ్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : తజగనన్న ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పాలనతో వాలంటీర్లు సేవకు ప్రతి రూపంగా నిలిచారని కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్,వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట గ్రామ పరిధిలో ఉన్న 4 సచివాలయాలలో ఉన్న 111 మంది వాలంటీర్లను వలంటర్లు కు వందనం కార్యక్రమంలో భాగంగా సన్మానించే కార్యక్రమం మండల ఈఓ పి ఆర్ డి కొండలరావు గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ ద్వారా జగనన్న ప్రభుత్వంలో కోటి నుండి కోటీ ఇరవై లక్షల రూపాయలు వారి 50 నుండి 70 కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలని తెలియజేసారు. రాష్ట్రంలో జరిగే అవినీతిరహిత, పారదర్శకపాలనకు వాలంటీర్లే పాత్రధారులు అన్నారు. ఈరోజు వాలంటీర్ల కు సమాజంలో ఉన్న గౌరవం నాయకులకు కూడా లేదన్నారు. మీరు మరింత ఉత్సాహంగా పనిచేసి పేదలకు మేలు చేయడానికే ఈ సేవా వజ్ర, సేవా మిత్ర, సేవా రత్న అవార్డులు జగనన్న ఇస్తున్నారని అన్నారు. సన్మానగ్రహీతలకు సాలువలు కప్పి, సర్టిఫికెట్ లు, బ్యాడ్జులు అందించారు.సేవా రత్న అవార్డు గ్రహీత విశాలాక్షి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈఓ గణేషుబాబు,ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్,చెరుకూరి జయరాజు,గొల్లపల్లి శ్రీను, సచివాలయ కన్వీనర్లు కరుటూరి రాజు, రెడ్డి భాను ప్రతాప్,రామకుర్తి జగాలు, యస్ ఏ గఫూర్,భూమాడ గణపతి,పెద్దాడ రాజబాబు,కీలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు,దత్తి శ్రీను, పచ్చిపులుసు వీరబాబు,పలువురు పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లు - దవులూరి

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా వలంటీర్లు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురంలో స్థానిక ముప్పన రామారావు కళ్యాణ మండపం నందు వలంటీర్లకు సన్మాన కార్యక్రమం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీల అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి దవులూరి దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు ఇంటి వద్దకు తీసుకువెళ్ళి అందజేయడంలో వలంటీర్లు చేసిన సేవలు మరువ లేనివని, ఆయన పేర్కొన్నారు. అనంతరం వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలుపుతూ పెద్దాపురం పురపాలక సంఘంలో 247మంది వలంటీర్లు ఉండగా, 237 మందికి సేవా పురస్కారాలు అందజేయడం జరిగిందని, సేవా వజ్ర 2, సేవారత్న5,230 మందికి సేవా మిత్ర అవార్డులు అందజేయడం జరిగిందని ఆమెతెలిపారు. మున్సిపల్‌కౌన్సిలర్లుత్సలికి సత్యభాస్కర రావు, విడదాసరి రాజా, కట్టా రాజాబాబు, నీలంశెట్టి అమ్మాజీ శ్రీనివాస్, బొబ్బిలి వీరవెంకటదుర్గ, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న పెద్దాపురంలో జరిగే జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

- జగ్గంపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ, విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేదీన పెద్దాపురం నియోజకవర్గంలో కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జయహో బిసి కార్యక్రమం జరుగుతుంది. కాకినాడ పార్లమెంట్‌లో ఏడు నియోజకవర్గాలు ఇన్చార్జిలు బిసి నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో బీసీలు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇర్రిపాక లో ఈనెల 26 నుంచి మార్చి 7వ వరకు కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం జరుగుతుంది. ఈ కార్యక్రమం సంబంధించి కాకినాడ జిల్లాలోని ముఖ్య నాయకులందరినీ ఆహ్వానించేందుకు ఆహ్వాన కమిటీ, వాలంటరీ కమిటీ కమిటీ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఒక్కరికి ఆహ్వానం పత్రం అందించి ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కోర్పు సాయి తేజ, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, మంగ రౌతు రామకృష్ణ,అడబాల వెంకటేశ్వరరావు, కన్నబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, కుంచే రాజా, జాస్తి వసంత్, అడపా భరత్, ఘాజింగం సత్తిబాబు, ఉండవల్లి వీర్రాజు, ఉంగరాల రాము, అడబాల ఆంజనేయులు, అడబాల భాస్కరరావు, సుంకవిల్లి రాజు, కుంచే తాతాజీ, రేఖ బుల్లి రాజు, బస్వా వీరబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కుంచే రామకృష్ణ, కందుల విజయ్, పాలకుర్తి ఆదినారాయణ పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భువనేశ్వరి సమేత విశ్వేశ్వరస్వామి కళ్యాణం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : మాచవరం పంచాయతీ పరిధిలోని కోరివారి అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీ భువనే శ్వరి సమేత విశ్వేశ్వర స్వావి ఎవారికి కళ్యాణం నిర్వహించారు.

రాణి ప్రవీణ్ ఆచార్యత్వమున, ధూళిపాల ప్రవీణ్ అర్చకత్వంలో కొత్తూరి సుబ్రహ్మణ్య శాస్త్రి (బాబు), కామేశ్వరి దంపతులచే కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతముగా నిర్వహించారు.

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు. బుధవారం ఉదయం స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల విజయ దుందుభి

గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఏ.ఐ ఎం.ల్, సి.ఎస్.సి, ఈ.సి.ఈ మరియు ఐ.టీ.విభాగములలో సుమారు 6 బృందాల విద్యార్థులు భీమవరం ఎస్. ఆర్. కే. ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రజ్వలన్ -2K24 పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీలలో సరికొత్త ఆలోచనలతో కూడిన అద్భుతమైన ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ కి సంబందించిన అంశాలను ప్రదర్శించారు.మొత్తం 50 వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థి బృందాలు ఈ హ్యాకాతోన్ లో తమ అంశాలని ప్రదర్శించగా మొదటి 15 బృందాలలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన మొత్తం6 బృందాలు చోటు దక్కించుకున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.యం. శ్రీనివాస రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీన్ అకాడమిక్స్ డా.ఎస్. రమాశ్రీ, డీన్ ఆర్ & డి. డా.కె.వి.ఎస్.ఆర్ మూర్తి, డీన్ ఇవాల్యుయేషన్ ప్రొఫ్. జె. పవన్, డీన్ కెరీర్ డెవలప్మెంట్ జె. డి. వెంకటేష్, డీన్ అడ్మినిస్ట్రేషన్ వి.సత్యనారాయణ,సంబంధిత విభాగాలకు చెందిన విభాగాధిపతులు డా.ఏ.వానతి,డా. ఎం.వి.రా జేష్, డా.ఎం.వెంకటేష్, డా.ఎన్.రాధ, డా.విష్ణువర్ధన్ రెడ్డి,విద్యా ర్థులని అభినంధించి భవిష్యత్తులో మరిన్నో పోటీలలో పాల్గొని కళాశాల కీర్తి ప్రతిష్టలు మరింత పెంచాలని ఆనందం వ్యక్తం చేశారు.

గిరిజన ఆశ్రమ వసతి గృహాలకు మౌలిక వసతుల కొరత

- చోద్యం చూస్తున్న గిరిజన సంక్షేమ శాఖ- ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన విద్యార్థులు...
- తక్షణ చర్యలు చేపట్టాలని అదివాసీ నాయకుడు తెల్లం శేఖర్, అఖిలపక్ష నాయకుల డిమాండ్..

దేవిపట్నం,మేజర్‌న్యూస్ : గిరిజన ఆశ్రమ పాఠశాలలో తక్షణమే ఏ.ఎన్.ఎం పోస్టులను భర్తీ చేయాలని, ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని,ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలకు ప్రహరి చుట్టూ, సోలార్ ఎనర్జీ ఫెన్సింగ్ తక్షణమే ఏర్పాటు చేయాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్, అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్,అఖిల పక్షం నాయకులు కారం రామన్న దొర,మడకం బంగారు బాబు,యలగాడ నాగేశ్వరావు మాట్లాడుతూ...రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో ఉన్న 11 మండలలాలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల్లో అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమై 9 నెలలు పూర్తి కావస్తున్నా నేటికీ ఏ.ఎన్.ఎం పోస్టులు భర్తీ చేయాలేదన్నారు. ప్రతి వసతి గృహానికి ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలేదన్నారు.మరొక వైపు ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో ప్రహరీ చుట్టూ సోలార్ ఎనర్జీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేదన్నారు.విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు అట స్థలాలు సక్రమంగా లేవన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశ్రమ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ రంప చోడవరం జిల్లా సాధించుకునేందుకు విద్యార్థులు,ఉద్యోగులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువతి యువకులు సైతం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహాసభ జిల్లా అధ్యక్షుడు, రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర జిల్లా సాధన కమిటీ కార్యదర్శి మడకం బంగారు బాబు, ఆదివాసీ జేఏసీ దేవిపట్నం మండల నాయకులు యలగాడ నాగేశ్వరరావు,బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర,పాఠశాల హెచ్.యం చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం కపిలేశ్వరపురంకి చెందిన సలాది శ్రీనివాస్, లక్ష్మి దంపతులు రూ.51 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు.

చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

ఉసులుమర్రు అంగన్వాడి కేంద్రంలో సామూహిక అన్నప్రాసనలు, సీమంతాల వేడుకలు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం పెరవలి ప్రాజెక్టు కానూరు సెక్టార్‌కు చెందిన ఉసులుమర్రు కోడ్ నెంబర్ 53 అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకల్లో భాగంగా ఫిబ్రవరి 21వ తేదీ బుధవారం సామూహిక అన్న ప్రాసనలు, సీమంతాలు వేడుకలు జరిగాయి . ఈ కార్యక్రమంలో గ్రామం మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి, జ్యోతి, ఆశ వెంకటలక్ష్మి, అంగన్వాడి కృష్ణవేణి, అంగన్వాడీ ఆయా వెంకటలక్ష్మి మరియు తల్లులు పాల్గొన్నారు.

అనియత విద్య ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపు

-నెరవేరనున్న 23 ఏళ్ళ కల -ప్రభుత్వ కొలువుకు వివరాలు సేకరణ

పిఠాపురం, మేజర్‌న్యూస్ : అనియత విద్యా పథకం 1975లో ప్రవేశ పెట్టి బాల కార్మికులను బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులును ఇనస్ట్రక్టర్లు, సూపర్వైజర్లులను నియమించి చదువు చెప్పించారు. ఈ పథకం 2001 మార్చి 31వ తేదీన రద్దు అయింది. అప్పటి నుంచి సుమారు 23 సంవత్సరాల నుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేసి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియచేసారు. అయితే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు క్యాంపు కార్యాలయంలో తెలియజేయగా విజయవాడ ఎస్.పి.డి.ఆఫీసులో సమగ్ర సర్వశిక్ష అభియాన్ అధికారులకు ఆదేశించగా, అన్ని విద్యా శాఖాధికారులకు సర్క్యులర్ (మెమో) పంపించారు. దీంతో విషయం తెలుసుకున్న ఎన్ ఎఫ్ ఇ ఇనస్ట్రక్టర్లు, సూపర్వైజర్లు బుధవారం డి.ఈ.ఓ. కార్యాలయంలో సమగ్ర సర్వశిక్షాఅభియాన్ సూపరింటెండెంట్ ను సంప్రదించగా ఎస్ పి డి కార్యాలయం విజయవాడ నుంచి సర్క్యులర్ వచ్చిందన్నారు. మీరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా 64 మండలాల ఎన్ఎఫ్ఇ బాధితులు వివరాలు ఇస్తే పంపిస్తాము. ఇప్పటికే విద్య శాఖలో ఖాళీలు వివరాలు పంపాము అని తెలియజేస్తూ స్పందించారు. కలిసిన 10 మంది వివరాలు అందజేసారు. ఈ విషయం పత్రిక ప్రకటన ఇస్తాము అని చెప్పియున్నారు. ఈ కార్యక్రమంలో వి. సత్యనారాయణ (రాజమహేంద్రవరం), దాకే సింహాచలం (పిఠాపురం), సి.హెచ్. శ్రీనివాస్ (కోరుకొండ), వై. అశోక్ కుమార్ (అమలాపురం), ఎం. సుబ్బారావు (రాజానగరం), సి.హెచ్. ప్రసాదరావు (ఆలమూరు), వై. త్రిమూర్తులు (తుని), వై. గురు బ్రహ్మచారి (రాయవరం) తదితరులు ఉన్నారు.

రామాలయం ప్రారంభోత్సవంలో మద్దిపాటి

గోపాలపురం, మేజర్ న్యూస్ : గోపాలపురం మండలం దొండపూడి గ్రామపంచాయతీ పరిధిలోని సాగిపాడు గ్రామంలో నూతన రామాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు బుధవారం పాల్గొన్నారు. నాయకులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే దేవుణ్ణి ఆరాధించాలని చెప్పారు. ప్రజలంతా దైవ భక్తి కలిగి ఉండాలని కోరారు. ఆయనతో పాటు సాగిపాడు, దొండపూడి గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బుధవారం కలెక్టరు ఛాంబర్‌లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డా కె. మాధవిలత వారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్ రాజు జిల్లా అధ్యక్షులు ఎం వివి సత్యనారాయణ జిల్లా కార్యదర్శి భరత్ రాజు మహిళా విభాగం కార్యదర్శి రాజకుమారి పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ

- పేదల సంక్షేమం కొరకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం
- రాష్ట్రంలో తనదైన పాలన శైలిని కనబరిచి రాజకీయంగా దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న నేత సీఎం జగన్మోహన్ రెడ్డి-మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : పేదవానికి సహాయమే జగనన్న లక్ష్యమని మనమందరం ఆ దిశగా పేదవాని అభివృద్ధికి చేయూతను అందిద్దామని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలుసినిమా ఆటోగ్రాఫీశాఖ మంత్రి రాజమండ్రి రూరల్‌కోఆర్డినేటర్‌చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏవి ఏ రోడ్ లో గల సిఎస్ఎన్ చర్చి నందు ఏర్పాటు చేసిన రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అసత్యమాడే వ్యక్తి కాదని చెయ్యి కలిగితేనే చెప్తాడు, చెప్పాడంటే చేస్తాడు అనే విధంగా దేశ రాజకీయాల్లోనే తనదైన పాలనశైలిని కనబరిచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించే దిశగా నేరుగా నగదు బదలీ (డిబిటి) ద్వారా రు.2 లక్షల 53 వేల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేసి ఆర్థిక భరోసాను కల్పించారన్నారు. ఇందులో 74 శాతం మేరకు సుమారు రు.2 లక్షల వరకు మైనారిటీ బిసి సంక్షేమానికి అందజేయడం జరిగిందన్నారు. ఒక బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు ఆర్థిక ప్రయోజనాన్ని అందించటం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు . తాను జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, రామచంద్రపురం నియోజక వర్గం శాసనసభ్యులుగా, రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ, పాలకునిగా కాకుండా సేవకునిగా ప్రజలకు సేవ చేసుకున్నానని, చేస్తానని మంత్రి తెలిపారు. నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి నన్ను రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమించి బాధ్యతలు అప్పగించారని, పాలకునిగా కాకుండా ఒక సేవకునిగా రూరల్ నియోజకవర్గం ప్రజలందరికీ సేవలను నిరంతరం అందిస్తూ ప్రజలు అందుబాటులో ఉంటానని మంత్రి వేణుగోపాలకృష్ణ చెప్పారు. ఈ రోజు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం, మిమ్మల్ని అందరినీ కలవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస వేణు గోపాలకృష్ణను బిషప్ డా. ప్రతాప్ సీన్హా కొమానపల్లి , ఎ.పి. స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సి.యం. కోర్ కమిటి మెంబర్, క్రిస్టియన్ మైనారిటీ,బ్రదర్. జాన్సన్ మేడిది జనరల్ రల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్, రెవ.డా.టాటావిక్టర్ గారు ట్రెజరర్, తూ.గో. జిల్లా ప్లాస్టర్స్ ఫెలోషిప్ రెవ.డా. యం. విజయసారథి అడిషనల్ సెక్రటరీ, తూ.గో. జిల్లా పాస్టర్స్ ఫిలోసిన్ తదితరులు మంత్రికి స్వాగతం పలికి దృశ్యాలువతో సత్కరించారు. పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ కార్యక్రమంలో కార్యక్రమంలో బిషప్, డా. ప్రతాప్ సీన్హా కొమానపల్లి,బ్రదర్. జాన్సన్ మేడిది , రెవ.డా.టాటావిక్టర్ రెవ.డా. యం. విజయసారథి, రెవ.డా. వి.యస్.సి. ప్రసాద్, డాక్టర్ కే మోజెస్ బాబు,రెవ, వై. ఏలియా, రెవ.పి.నరేష్, రెవ.పి. దానియేలు, .రెవ. స్వరూప్, రెవి,డా. సోనివుడ్,రెవ.పి.ఎలీషా,రెవ.కె. జయశీల్,రెవ. దేవ సహాయం బిషప్, జె.సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌స్టాప్ సెంటర్ ఇంటర్వ్యూ లకి హాజరైన 87 మంది అభ్యర్థులు

- కలక్టర్ మాధవీలత
- డిఎల్ఎస్ఎ కార్యదర్శి ప్రత్యూష కుమారి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమహేంద్రవరం వన్ స్టాప్ సెంటర్ నందు ఎనిమిది కేటగిరిలలో 13 పోస్టుల భర్తీ కి ఇంటర్వ్యూలని నిర్వహించటం జరిగినదని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియ చేశారు. బుధవారం స్థానిక కలక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో వన్ స్టాప్ సెంటర్ కమిటి సభ్యులతో ఇంటర్వ్యూ లని నిర్వహించటం జరిగింది. జిల్లా కలెక్టర్ మాధవీలత, డీ ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె. ప్రత్యూష కుమారి, ఇతర అధికారులు అనుబంధ అధికారులు హాజరైనా అభ్యర్థులకు ఇంటర్వ్యూ లని నిర్వహించటం జరిగింది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యములో నడపబడుచున్న వన్ స్టాప్ సెంటర్, రాజమహేంద్రవరం నందు కాంట్రాక్టు / ఔట్సోర్సింగ్ పద్ధతి పై పనిచేయుటకు స్థానికంగా ఉండే అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్ట్, కేస్ వర్కర్ రెండు పోస్టులు, పారా లీగల్ పర్సనల్ / లాయర్ ఒక పోస్ట్, పారా మెడికల్ పర్సనల్ ఒక పోస్ట్, ఏ సైకో-సోషల్ కౌన్సులర్ ఒక పోస్ట్ , కంప్యూటర్ పరిజ్ఞానంతో ఆఫీస్ అసిస్టెంట్ ఒక పోస్ట్ , మల్టీ-పర్పస్ స్టాఫ్ / కుక్ మూడు పోస్టులు , సెక్యూరిటీ గార్డ్ / నైట్ గార్డ్ మూడు పోస్టులకు దరఖాస్తులని ఆహ్వానించగా మొత్తం 116 మంది ధరఖాస్తు చేసుకోవడం జరిగిందనీ, వారిలో 88 మంది అభ్యర్థులు అతల్స్ కలిగి ఉండడం జరిగినదని ప్రత్యూష కుమారి వెల్లడించారు. ఈరోజున నిర్వహించిన ఇంటర్వ్యూ లకి 87 మంది హజరవ్వడం జరిగినట్లు సంభందిత అధికారులు తెలిపారు. ఈ ఇంటర్వ్యూ లని కలెక్టర్ మాధవీలత, డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కే. ప్రత్యూష కుమారి, దిశా డి ఎస్పి బి. ఆదినారాయణ, జిల్లా బార్ కౌన్సిలర్ చైర్మన్ జీ యూ వి బి రాజు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే. విజయ కుమారి, డిపివో డి. రాంబాబు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె యస్ జ్యోతి , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జే. అన్నపూర్ణ,విజయ దీపికలు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు.

వైకాపా బూత్ కన్వీనర్ల సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరుపుల

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : గెలుపే లక్ష్యంగా ముందడుగులు వేస్తుంది దీనిలో భాగంగా మేము సిద్ధం మా బూతు సిద్ధమని నినాదంతో బూత్ కన్వీనర్ల సమావేశం ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన ఏలేశ్వరంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బూత్ కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బూత్ కన్వీనర్లకు తగు సూచనలు సలహాలు అందజేశారు. బుధవారం స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్లపై ఉందన్నారు. అలాగే ప్రతి ఓటు బాధ్యతగా వేయించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు 175 స్థానాలకు గాను 175 రావాలనే ఆకాంక్షతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన బూత్ కన్వీనర్లకు సూచించారు. మండల కమిటీలు స్థానిక కమిటీలు బూత్ కన్వీనర్‌తో సహా సమిష్టిగా పనిచేసే ఓట్లు వేయించాల్సిన బాధ్యత తమపై పెట్టారని ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తిరిగి రానున్న ఎన్నికల్లో వైకాపా కి అధికారం చేపట్టేందుకు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పరుపులు బాబు నియోజకవర్గంలో జడ్పిటిసిలు ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన, తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి

- సేవచేసి ఋణం తీర్చుకుంటారు
- జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : జనసేన,తెలుగుదేశం పార్టీని,ఆశీర్వదించండి రాష్ట్ర ప్రజల రుణం సేవచేసి పవన్ కళ్యాణ్ తీర్చుకుంటారని జనసేన పార్టీ, మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆశాభావం వ్యక్తంచేశారు. బుధవారం జనసేన పార్టీ గ్రామ కమిటీలు ప్రక్షాళన కార్యక్రమం,నిర్వహించారు.ఈ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏజెన్సీ, పట్టణ ప్రాంతంలో ప్రజలు పవన్ కళ్యాణ్,పాలన కోసం, ఎదురుచూస్తున్నారని ప్రజలను అందరినీ కలుపుకొని వెళ్లేందుకు కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని సూచించారు.వచ్చేది జనసేన,తెలుగుదేశం,కూటమి ప్రభుత్వమేనని,అందులో ఏలాంటి సందేహాలుఅవసరం లేదని స్పష్టత ఇచ్చారు.కూటమి అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆయన చెప్పారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్,పేదల పక్షపాతాని,అవినీతి రహిత సమాజం కోసం,జనసేనపార్టీ ఆవిర్భావం,జరిగిందని ఆయన గుర్తుచేశారు.ప్రజలకు సేవచేసే కర్తవ్య నిర్వాహణలో పూర్తి అవగాహనతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.పోలవరానికి నిధులు పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని శతవిధాలా "ఒప్పించి"మెప్పించే ప్రయత్నం చేసైనా!నిర్వాసితులకు న్యాయం చేస్తారని ధీమా వ్యక్తంచేశారు.జనసేన,తెలుగుదేశం పార్టీ,కూటమి అధికారంలోకి వస్తే పోలవరం,నిర్వాసితుల కష్టాలకు పుల్స్టాప్ పడుతుందని ఆయన చెప్పారు.జనసేన పార్టీ ఒంటరిగా పోటీలో చేసినా!మెజారిటీ స్థానాలు గెలిచే సామధ్యం ఉందని, "కానీ" రాష్ట్రప్రయోజనాలు ముఖ్యమని,ఆయన స్పష్టంచేశారు.నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నా!రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా!భారీగా కంపెనీలు ఏర్పాటు చేయాలన్నా!జనసేన, తెలుగుదేశం,పార్టీ కూటమి,అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.రాజధాని ఏర్పాటుచేసి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు సాగేలా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ ప్రక్షాళన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు,భారీగా పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

- ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రభాకర్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన ద్వారా విద్యుత్ వినియోగదారులు సౌర విద్యుత్‌ను వినియోగించుకోవాలని పెద్దాపురం ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇఇ) ఎ.వి.ఎన్.డి.ఎస్. ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్‌ను సబ్సిడిపై అందిస్తుందని, ఆశక్తి గలవారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుంటే విద్యుత్ సిబ్బంది వచ్చి పరిశీలిస్తారని, ఒక కిలో వాట్‌కు రూ.30వేలు, రెండు కిలో వాట్లకు రూ.60వేలు, మూడు కిలోవాట్లకు రూ.78వేలు చెల్లించవలసి ఉందని తెలిపారు. వినియోగం అనంతరం మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆయన వివరించారు. తాజాగా ప్రకటించిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్ళ పై కప్పుల మీద సౌర ఫలకాలతో విద్యుత్ ఉత్పాదన చేపడతారని, దాని వల్ల సాంప్రదాయ విద్యుత్ గ్రిడ్లపై ఆధారపడవలసిన అవసరం తప్పుతుందని, కుటుంబాలకు విద్యుత్ బిల్లులు ఆదా అవుతుందని, విద్యుత్ ఉత్పాదనకు బొగ్గు, చమురు వంటి శిలజ ఇంధనాలపై ఆధారపడవలసిన అవసరం చాలావరకు తప్పుతుందని, కాబట్టి కర్భన ఉద్గారాలు తగ్గుముఖం పట్టి, పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శిఖర ప్రతిష్ట

పెరవలి, మేజర్న్యూస్ :అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఉపాలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ శిఖరము శిథిలమైనందున ఫిబ్రవరి 21వ తేదీ బుధవారం నూతన శిఖర ప్రతిష్ట జరిగింది. ఈ శిఖర ప్రతిష్ట బ్రహ్మశ్రీ శ్రీ ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు శిష్యులు శేషాచార్యులచే యాగ్నిక కార్యక్రమములు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాత గట్టికొప్పు గంగాధర రావు దంపతులు మరియు కుటుంబ సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ ఆలయ అర్చకులు గ్రామస్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జోన్ -2 పరిధిలో ఫిబ్రవరి 28న మెగా జాబ్ మేళా

- ఐదు జిల్లాల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం
- డిఆర్డిఎ పీడీ మూర్తి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమహేంద్రవరంలో ఐదు జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా నిర్వహించి ఆరు వేల మందికి ఉద్యోగ కల్పన చేయనున్నట్లు ఆమేరకు సంభందిత అధికారులు నిర్దుష్ట ప్రణాళిక సిద్ధం చేసుకోవాలనీ డి ఆర్ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి ఎన్ వి వి ఎస్ మూర్తి తెలియ చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని న్యాక్ కార్యాలయం లో తూర్పు గోదావరీ, కాకినాడ , కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా ల నోడల్ అధికారులతో జాబ్ మేళా పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ వి వి ఎస్ మూర్తి మాట్లడుతూ, సుమారు 100 కంపెనీల భాగస్వామ్యం తో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం మేగా జాబ్ మేళా నిర్వహించడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతొందని అన్నారు. ఆ క్రమం లో ఆర్టిసి బస్టాండ్ సమీపంలో వి ఎల్ పురం వద్ద ఉన్న "మార్గానీ ఎస్టేట్ నందు ఫిబ్రవరి 28 వ తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం ద్వారా 6 వేలకు పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందనీ అన్నారు. ఉదయం 9 గంటల నుంచి పేర్ల ను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమాచారము నిరుద్యోగ యువత చేరుకునే ప్రక్రియ లో సచివాలయం, వాలంటీర్లు ద్వారా ప్రతి ఒక్కరికి మెగా జాబ్ మేళా వివరాలు తెలియ చెయ్యడం కోసం మండలాలు వారీగా కనీసం 100 మంది నిరుద్యోగులు ఈ జాబ్ మేళా లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విస్తృత ప్రచారంలో భాగంగా వాట్స్ అప్, ఎస్ ఎమ్ ఎస్ లు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరికి సమాచారం అందించే లక్ష్యంతో పని చెయ్యాలని తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సహాయ సీ ఈ వో జీ ఎస్ రామ్ గోపాల్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె . హరిశ్చంద్ర ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి బి. వేంకటేశ్వర రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎమ్ . కొండల రావు, డివిజనల్ పిఆర్వో ఎం ఎల్ ఆచార్యులు , తూర్పు గోదావరీ, కాకినాడ , డా బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా ల ప్రతినిధులు హాజరయ్యారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : బుధవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక 7వ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.అనూషరాయ్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యురాలు డా.అనూషరాయ్ మాటాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు 14 రకాల టెస్టులు నిర్వహించి, ఉచితంగా మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావున ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

డా.పి.సత్యవంశీ, డా.ఎం.సుజన (గైనకాలజిస్ట్), డా. కె.వెంకటరామ్ (జనరల్ సర్జన్), జి.పావని (పిఎండిఎ), ఈ శిబిరం నందు వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 415 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని, డా.అనూషరాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది హెచ్.వి.లు శివరత్నం, వీరలక్ష్మి, ఫార్మసిస్ట్ విమల, సచివాలయ అడ్మిన్, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ

- ఓటు బదలీ కోసం ఫారం 8 ద్వారానే దరఖాస్తు తప్పనిసరి - కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు వేరే చోట కి తమ ఓటు బదిలీ కోసం తప్పనిసరిగా ఫారం 8 ద్వారా మాత్రమే ధరఖాస్తు చేసుకొవాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత తెలియచేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం లో రాజకీయపార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి, కె ఆర్ ఆర్ సి ఏస్ డీ సీ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు తొలగింపు విధానం లో 0.1 శాతం కంటే ఎక్కువ జరిగిన సందర్భంలో సంభందిత వివరాలూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు నివేదికలు పంపించడం జరుగుతుందని తెలిపారు. రాండమనైజేషన్ కి సంబందించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన తరువాత రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహిస్తామన్నారు. కొత్త ఓటర్ల నమోదు మాత్రమే ఫారం 6 ద్వారా స్వీకరించడం జరుగు తుంది అని స్పష్టం చేశారు. ఒక చోటు నుండి మరో చోటుకు ఓటరు బదలీ కి తప్పనిసరిగా ఫారం 8 ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుందని అన్నారు. తదనుగుణంగా వేరొక చోట ఉన్న ఓటును సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆటోమేటిక్ విధానం లో ఫారం 7 ను అనుసరించి తొలగించనున్నట్లు మాధవీలత తెలియ చేశారు. తద్వారా డూప్లికేట్ ఓటు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేసుకుని అవకాశం ఉందని అన్నారు.

డిసెంబర్ 10 నుంచి ఫిబ్రవరి 20 వ తేదీ వరకు పరిష్కారం చేసిన వివరాలు రాజకీయ పార్టీల కు అందచేశారు. కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఫారం.6 లు 18,843 రాగా 16,875 ఆమోదించడం జరిగిందనీ, 1,968 పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల తొలగింపు కోసం ఫారం.7 లు 19,679 రాగా 10,567 ఆమోదించడం జరిగిందనీ, 9,112 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ఫారం.8 లు 29,014 రాగా 26,894 ఆమోదించడం జరిగిందనీ, 2,120 పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కే ఆర్ ఆర్‌సిఎస్‌డీ టి, రాజమండ్రీ పార్లమెంట్ ఏ ఆర్ వో కృష్ణ నాయక్, రాజకీయ పార్టిల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంఛార్జ్ ఎన్. రమేష్(శ్యామ్), బీజేపీ - జిల్లా ప్రధాన కార్యదర్శి పి వి లక్ష్మీ , సీపీఐ ఎమ్ - జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ ఎస్ మూర్తి, టిడిపి జోన్ 2 కార్యదర్శి సిహెచ్. శ్రీనివాస రావు, , కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది గిరీష్ , సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో ఓటర్ల గురించి అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని, అలాగే కొత్తగా ఓటు నమోదుకు అర్హులైన వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చునని ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు బుధవారం తెలిపారు. పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటరు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో తెలుపుతూ పెద్దాపురం నియోజకవర్గంలో ఓటర్లుగా చేర్చేందుకు అర్హతగా ఉన్నవారు ఫారం-6కు 210, ఫారం-7కు 59, ఫారం-8కు 223 ధరఖాస్తులు వచ్చాయని ఈఆర్వో తెలిపారు. గత వారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, దిద్దుబాట్లు ఫారం-9, ఫారం-10, ఫారం-11, ఫారం-11ఎ, మరియు ఫారం-11బి లకు సంబంధించిన ధరఖాస్తులు మరియు క్లైములు, అభ్యంతరాలు (ఫారం-6, ఫారం-7, ఫారం-8) లకు సంబంధించి క్లైములు వెంటనే ఆన్‌లైన్ చేసి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఈఆర్వోలను, సూపర్‌వైజర్‌లను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జడ్పిటిసి గవరసాన సూరిబాబు(వైకాపా), రంధి సత్యనారాయణ (టిడిపి), సిపిఎం పార్టీ నాయకులు సిరపరపు శ్రీనివాస్, డి.క్రాంతికుమార్, పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఈఆర్వోలు పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, సామర్లకోట మున్సిపల్ కమీషనర్ రామారావు, సూపర్‌వైజర్లు మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో వి.చంద్రశేఖరం, టిపిఓ చింతా ఫణికుమార్, ఆర్ఐలు వెంకటేష్, సుబ్రహ్మణ్యం, రమణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.